# చిత్ర పరిశ్రమలో సంక్షోభం

## సిఎంను కలవనున్న తెలుగు సినీవర్గాలు

## త్వరలోనే రేవంత్‌రెడ్డితో భేటీ: నిర్మాత నాగవంశీ

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్ ఘటన దాని తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. ఇటీవల జరుగుతున్న పరిణామాలతో చిత్ర పరిశ్రమలో సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ వ్యవహారంతో కొందరు చిత్ర ప్రముఖులు ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ చేయాలంటుంటే, మరి కొందరు ఇక్కడే ఉండాలనే చర్చ జరుగుతోంది. చిత్ర పరిశ్రమలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కొందరు సీఎం రేవంత్‌రెడ్డిని కలవాలని నిర్ణయించుకున్నారు. ప్రధానంగా సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో తెలుగు సినీ నిర్మాతలు, ఇతరులు సీఎంతో భేటీ కావాలనే యోచనలో ఉన్నారు. ఈ మేరకు ఈ విషయాన్ని నిర్మాత నాగవంశీ తెలిపారు. అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక సీఎంను కలుస్తామని సోమవారం మీడియాకు తెలిపారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలు, బెనిఫిట్ షోలపై చర్చిస్తామన్నారు.

సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ సినిమా విషయంలో ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ అపలేరని ఈసారి నుంచి కాస్త జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. తమ పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటామని, ఇటీవల జరిగిన ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు. అలాగే సినిమా ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ అవుతుందని జరుగుతున్న ప్రచారంపై తాను డబ్బు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నా మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తానన్నారు. కాగా సంధ్య థియేటర్ పరిణామల క్రమంలో కొత్త సినిమాలకు టికెట్ రేట్లు పెంచేది లేదని, బెనిఫిట్ షోలకూ అనుమతి ఇవ్వమని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో చిత్ర పరిశ్రమ వర్గాలు ఒక్కసారిగా షాకయ్యాయి. మరో 20 రోజుల్లో సంక్రాంతి సందర్భంగా వరుస సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇందులో భారీ బడ్జెట్, అగ్ర కథానాయకుల సినిమాలు ఉండటంతో వాటి వసూళ్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశముంది. వీటన్నింటిపై సీఎంను కలవాలని కొందరు నిర్ణయించుకున్నారు.

# అమెరికా అండర్-19 క్రికెట్‌కు నాగర్‌కర్నూల్ యువకుడు



**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** అమెరికా అండర్19 మెన్స్ క్రికెట్ జట్టుకు ఎంపికైన నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన సూది నితీశ్‌రెడ్డిని తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) ప్రెసిడెంట్, శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి ఒకటలగాని అమెరికా క్రికెట్ జట్టులో ఆడటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నితీశ్‌రెడ్డి స్ఫూర్తితో తెలంగాణ గ్రామీణ ప్రాంత క్రికెటర్లు జాతీయ జట్టులోకి రావాలని పిలుపునిచ్చారు. సూది విక్రమ్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా టీడీసీఏ కన్వీనర్ సురేందర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం అమెరికా బయల్దేరనున్న నితీశ్‌రెడ్డి.. అక్కడి నుంచి యుఎస్‌ఏ జట్టుతో పాటు దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లనున్నారు.

# రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనాన్ని కోల్పోయా!

## జాతీయ మీడియాకు సిపి సివి ఆనంద్ క్షమాపణలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై నిర్వహించిన ప్రెస్ మీట్‌లో జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ విచారం వ్యక్తం చేశారు. రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను సహనం కోల్పోయానని చెప్పారు. ఈ ఘటనపై జాతీయ మీడియాకు క్షమాపణ చెబుతున్నానని ట్విట్టర్‌లో పోస్టు పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతిస్తోందంటూ తాను చేసిన వ్యాఖ్యలను వాపస్ తీసుకుంటున్నట్లు చెప్పారు. రేవతి మరణం, థియేటర్ వద్ద తొక్కిసలాటకు సంబంధించి నిజానిజాలు వెల్లడించేందుకు ఆదివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ సీవీ ఆనంద్ వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా నేషనల్ మీడియా అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ... నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తోందన్నారు. దీనిపై అక్కడ ఉన్న జర్నలిస్టులు అభ్యంతరం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేయడంతో సీవీ ఆనంద్ తాజాగా ట్విట్టర్‌లో స్పందించారు. 'రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనం కోల్పోయి ఆ వ్యాఖ్యలు చేశాను. నేను కాస్త సంయమనం పాటించాల్సింది. నేను చేసిన పొరపాటు గుర్తించి నేషనల్ మీడియాకు సారీ చెబుతున్నా'అంటూ ట్వీట్ చేశారు.

# సాగు నష్టాలతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** వ్యవసాయం కలిసి రాక, నష్టాల పాలైన రైతులు గత్యంతరంలేని పరిస్థితుల్లో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో ఇద్దరు రైతులు దిగుబడులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలోని మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో ఈ సంఘటనలు చోటుచేసుకున్నాయి. మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కాంపల్లి గ్రామ శివారుకు చెందిన తేజావత్ శ్రీను (38)కు ఎకరం పొలం ఉన్నది. 30 గుంటల్లో మిర్చి సాగు చేస్తున్నారు. ఈ పంటల సాగు నిమిత్తం అసరమైన పెట్టుబడి కోసం అప్పు చేశారు. అయితే మిర్చి తోటకు బూజు తెగులు ఆశించి పంట దెబ్బతిన్నది. పెద్ద ఎత్తున నష్టం జరగడంతో దాదాపు రూ.3 లక్షల వరకు అప్పు అయ్యింది. వీటిని ఎలా తీర్చాలో తెలియక మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నించారు. అతనిని మహబూబాబాద్‌లోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. అలాగే వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని భూక్యా రాజు(40) తనకున్న 20 గుంటల భూమిని సాగు చేయడంతో పాటు, మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. ఇందులో రెండు ఎకరాల్లో వరి, మూడు ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. ఈ ఏడాది దిగుబడి ఆశించినంత లేకపోవడంతో నష్టపోయారు. నిరుడి నుంచి ఇదే పరిస్థితి ఉండటంతో పంటలకు పెట్టుబడిగా తెచ్చిన అప్పులు రూ.10 లక్షలకు పెరిగాయి. వీటిని తీర్చే మార్గం లేక మానసిక వేదనతో రాజు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

# ప్రతిభావంతులకే రోజ్‌గార్ మేళాలో ఉద్యోగాలు

## భారత్ అభివృద్ధివైపు దూసుకుపోతోంది : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



నియామకపత్రం అందజేస్తున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 23, ప్రభాతవార్త:** దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని రోజ్‌గార్ మేళాలో ప్రతిభ కనపరిచిన వారికే ఉద్యోగాలు లభించాయని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ పాతబస్తీ బార్కస్ సిఆర్‌పిఎఫ్ గ్రూప్ సెంటర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ నియామకపత్రాలను అంద జేసే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అన్ని రంగాల లోను ఎంతగానో పురోగతిని సాధిస్తున్నదని, 2020 అక్టోబరు నుంచి ప్రారంభమైన రోజ్ గార్ మేళాలో ఇప్పటి వరకు పది లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. బొగ్గు గనుల శాఖకు సబంధించిన ఉద్యోగ ఖాళీలను కూడ భర్తీ చేస్తామని ఆయన తెలియజేశారు. కరోనా సమయంలో భారత దేశం ఆర్థిక మాంద్యం ఏర్పడిన తర్వాత దేశ ప్రధాని నరేంద్ర మోదీ గాడిలో పెట్టారని, ఎస్సీ, ఎస్టీ మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేత, నూతన విద్యా విధానం ద్వారా అందరికి విద్య అందుబాటులోకి తేవటం, రక్షణ రంగ పరికరాల తయారీలో దేశం ముందులో ఉందని, నేడు ప్రపంచంలోని 150 దేశాలకు మన దేశంలో తయారు చేసిన ఎలక్ట్రానిక్ పరికారాలను ఎగుమతి చేయటం జరిగిందని ఆయన తెలిపారు. దేశ రక్షణ శాఖకు బడ్జెట్‌లో 60 శాతం కేటాయించటం వల్ల రక్షణ రంగాన్ని బలోపేతంచేయటం ప్రభుత్వం ఉద్దేశ్యమని, ప్రపంచ దేశాల మధ్య మన దేశం ఐదవ ఆర్థిక దేశంగా ఉందని, రానున్న కాలంలో మూడవ స్థానానికి చేరుకుంటుదని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి జాతయ రహదారుల అభివృద్ధి అనుసంధానం చేశామని ఆయన తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు పొందిన 526 మందికి కంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ గ్రూప్ సెంటర్ డిఐజీ ఉదయ్ కుమార్ బిల్లాతో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశిన 'మాజీ'లకు ద్వారదర్శనం 'నో'!

## ఏకాదశి నుండి తొమ్మిది రోజులు అనుమతి

## టిక్కెట్, టోకెన్లు ఉంటేనే ఆ పదిరోజులు దర్శనాలు

**తిరుమల, డిసెంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపిం చుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిది రోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవని, ఆ పదిరోజులకు సంబంధించి వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడు తుందని స్పష్టం చేసింది. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. వైకుంఠ ఏకాదశిగా జనవరి 10వతేదీ, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా 11వతేదీ నిర్ణయించారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఏర్పాట్లు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పది రోజుల పాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయం లోపలకు అనుమతించరు. రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ప్రత్యేక దర్శనాలు చంటి పిల్లలు, దివ్యాంగులు, వృద్ధులు, ఎన్ఆర్ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్య లో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు కేటాయించిన టైమ్‌స్లాట్ టోకెన్లలో నిర్దేశిత సమయానికే క్యూలైన్లలోనికి చేరుకోవాలని సూచిస్తున్నారు.

### జనవరి 10న స్వర్ణరథం, 11న చక్రస్నానం

పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన జనవరి 10వతేదీ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం జరుగుతంది. శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్ప స్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢ వీదుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

# అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటన కేసులో నిందితులకు బెయిల్

**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:** పుష్ప 2 సినిమా సందర్భంగా సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి మృతిని నిరసిస్తూ అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన నిందితులకు బెయిల్ లభించింది. ఓయూ జేఏసీ నేతలు శ్రీనివాస్, మోహన్, నాగరాజు, నరేశ్, ప్రేమ్ కుమార్, ప్రకాశ్ ఆదివారం అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేశారు. బన్నీ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి టమాటాలు, కోడిగుడ్లు విసిరారు. పూలకుండీలు ధ్వంసంచేసి హంగామా చేశారు. అల్లు అర్జున్ కుటుంబం ఇచ్చిన సమాచారం మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న ఆరుగురిని బయటకు తీసుకొచ్చారు. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. సోమవారం వారిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా వారికి 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం నిందితులు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయగా ఆరుగురు నిందితులకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ.. న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.10 వేలచొప్పున ఒక్కొక్కరు రెండు షూరిటీలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మూడురోజుల్లోగా పూచీకత్తులను సమర్పించాలని స్పష్టం చేసింది.

# ఔటర్ సర్వీసురోడ్డుపై అర్ధరాత్రి ప్రమాదం

## బైక్‌ను ఢీకొట్టిన కారు.. విద్యార్థిని మృతి

## మరొకరికి తీవ్రగాయాలు



ఇంజినీరింగ్ విద్యార్థిని శివాణి (ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఔటర్‌రింగురోడ్డు సర్వీసురోడ్డుపై అర్ధరాత్రి ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహ నంపై వెళ్తున్న బిటెక్ విద్యార్థిని, సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని వెనుక నుంచి అతివేగంగా దూసుకువచ్చిన స్కోడా కారు ఢీకొట్టగా విద్యార్థిని తీవ్ర గాయాలతో మ ృతిచెందగా, ఉద్యోగి ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు. ఈ ఘటన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా దోమకొండకు చెందిన నరసయ్య, పూజ దంపతుల కుమార్తె శివాణి(21) గండిపేటలోని సిబిఐటి ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ నాలుగో సంవత్సరం చదువుతోంది. గండిపేట పరిధిలోని మై పెరల్స్ గర్ల్స్ హాస్టల్‌లో ఉంటున్నది. సోమవారం రాత్రి శివాణి తన స్నేహితుడు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వెంకట్‌రెడ్డి ద్విచక్రవాహనం అపాచీపై తాను నివాసం ఉంటున్న గండిపేటలోని హాస్టల్‌కు బయలుదేరారు. నానాక్‌రాంగూడ నుంచి ఔటర్ రింగురోడ్డు సర్వీసు రోడ్డుపై ప్రయాణిస్తున్న వీరి వాహనాన్ని మార్గమధ్యంలో వెనుక నుంచి అతివేగంగా దూసుకువచ్చిన స్కోడా కారు ఢీకొట్టింది. బిబిఎ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీకాలేష్(19) మితిమీరిన వేగంతో కారును నడుపుతూ బైక్ ఢీకొట్టగా వెంకట్‌రెడ్డి, శివాణి గాల్లోకిఎగిరి రోడ్డుపైపడగా తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 100కు సమాచారం అందించడంతో ఘటనాస్థలికి చేరుకున్న రాయ దుర్గం పోలీసులు క్షతగాత్రులను కొండాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. అప్పటికే శివాణి మ ృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించగా, తీవ్రగాయాలతో మ ృత్యువుతో పోరాడుతున్న వెంకట్‌రెడ్డిని మదీనగూడ లోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన శ్రీకాలేష్‌ను అదుపులోకి తీసుకుని కారును స్వాధీనం చేసుకున్న రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల పెంపునకు కృషి

## బోధన, బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రయత్నం

## టిజిసిటిఎ నూతన కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల పెంపుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన తెలంగాణ డిగ్రీ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీటీఏ) తీర్మానం చేసింది. టీజీసీటీఏ నూతన కార్యవర్గం ఎన్నికను హైదరాబాద్‌లో నిర్వహించినట్టు టీజీసీటీఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బ్రిజేష్ తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ క్లబ్‌లో జరిగిన ఎన్నికలలో డాక్టర్ ఇ బ్రిజేశ్ ప్యానల్ భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించిందని తెలిపారు. తాను రెండవ సారి ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించినట్టు తెలిపారు.

అధ్యక్షులుగా డాక్టర్ బి శ్రీనివాస్ గౌడ్, చైర్మన్‌గా డాక్టర్ సౌందర్య జోసెఫ్, మహిళా కార్యదర్శిగా డాక్టర్ ఎం భవాని, అకాడమిక్ కార్యదర్శిగా డాక్టర్ గోపాల సుదర్శన్, ఆర్థిక కార్యదర్శిగా డాక్టర్ గంగాధర్ ఇండోర్ ఎన్నికైనట్టు తెలిపారు. జనరల్ సెక్రటరీగా ఎన్నికైన డాక్టర్ బ్రిజేశ్ మాట్లాడుతూ ఉన్నత విద్యాశాఖలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల గురించి ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో విద్యార్థుల అడ్మిషన్ పెంపుదలకై కృషి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. దాంతోపాటు వివిధ కార్యక్రమాల ద్వారా ఉన్నత విద్య అభివృద్ధికి పాటుపడతామని స్పష్టం చేశారు. తనను గెలిపించిన ప్యానల్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కొత్తగా ఎన్నికైన వారిలో రాష్ట్రస్థాయిలో మల్టీ జోన్-1 నుండి ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆడెపు రమేష్, కార్యదర్శిగా డాక్టర్ ఎస్ హరిశ్ కుమార్, మల్టీజోన్-2 నుండి కార్యదర్శిగా డాక్టర్ ఎం. రామాచారి ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి ఎన్ జగన్ ఎన్నికయ్యారని తెలతిపారు. అనిన యూనివర్సిటీల నుంచి ప్రాతినిధ్యం తీసుకున్నట్టు తెలిపారు.

# నో డిటెన్షన్ విధానం రద్దుతో డ్రాపౌట్స్ పెరుగుతాయి

## పేదలకు విద్య దూరమవుతుంది: టిఎస్ యుటిఎఫ్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నో డిటెన్షన్ విధానం రద్దుతో డ్రాపౌట్స్ పెరుగుతాయని.. పేదలకు విద్య దూరమవుతుందని టిఎస్ యుటిఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు 5వ, 8వ తరగతుల్లో డిటెన్షన్ విధానం అమలు జరిగితే ప్రభుత్వ విద్యా సంస్థల్లో డ్రాపౌట్స్ పెరుగుతాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. నో డిటెన్షన్ విధానాన్ని ఎత్తేయడంతో పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల వయసు వరకు బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాల్సి ఉంటుందని.. 8వ తరగతి వరకు ఏ ఒక్క విద్యార్థినీ ఫెయిల్ లేదా నిలుపుదల చేయకూడదని గుర్తు చేశారు.

కానీ కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానం పేరుతో విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ .. నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసినట్లు కనిపిస్తోందని వారు విమర్శించారు. 2018లోనే కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదన తీసుకు రాగా ఆనాడే టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకించిందని చావ రవి గుర్తు చేశారు. అప్పటి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యా మంత్రి కడియం శ్రీహరి తెలంగాణ రాష్ట్రంలో డిటెన్షన్ విధానాన్ని అమలు జరపబోమని ప్రకటించారని గుర్తు చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా డిటెన్షన్ విధానాన్ని తిరస్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# పది రోజుల్లో ముగ్గురు విద్యార్థుల అదృశ్యం

## వీరందరూ ఒకే కళాశాల విద్యార్థులు కావడం గమనార్హం

## ఆందోళనలో గురునానక్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గురునానక్ కళాశాలలో కొద్దిరోజులకుగా విద్యార్థులు అదృష్యమవుతున్నారు. దీంతో ఆ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లలు బాగా చదువుతారని ఆ కళాశాలలో చేర్పించి రూ.లక్షల్లో ఫిజులు చెలించి అదే కళాశాలలోని హాస్టల్లో చేర్పిస్తే ఇలా అదృష్యం కావడం ఎంటని విద్యార్థుల తల్లిదండ్రులు గురునానక్ కళాశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన కొడుకు తప్పి పోయిన రెండు రోజుల వరకు కళాశాల యాజమాన్యం తమకు సమాచారం అందించలేదని ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న కొత్తగాడి విష్ణు తల్లితండ్రులు కళాశాల యాజమాన్యంపై ఆగ్రహావేశాలకు వ్యక్తం చేస్తున్నారు. తాము వచ్చి అడిగేంతవరకు తన కొడుకు తప్పిపోయ్యాడని కళాశాల యాజమాన్యానికి తెలియదని.. తన కొడుకు ఎక్కడ అని గట్టిగా ప్రశ్నిస్తే అప్పుడు కళాశాలలో కనిపించంలేదని యాజమాన్యం నిర్లక్ష్యపు సమాదానాలు ఇచ్చారని వాపొయ్యారు. ఈ ఘటనపై రాంతాన్‌గూడ పల్లి గ్రామం, మోహిన్‌పేట్ మండలం, వికారాబాద్‌కు చెందిన కొత్తగాడి విష్ణు (17) తండ్రి బాల్‌రాజ్ ఈ నెల 14న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదే కళాశాలలో చదువుతున్న మరో ఇద్దరు విద్యార్థినులు కళాశాల నుండి అదృశ్యమయ్యారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న పావని (19) ఈ నెల 20న కళాశాల నుండి అదృష్యమయినట్లు ఆ విద్యార్థిని తల్లి కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరో విద్యార్థిని సిఎస్సి మొదటి సంవత్సరం చదువున్న 17 సంవత్సరాల విద్యార్థిని ఈ నెల 17న అదృష్యమయ్యింది. కళాశాల మేనేజర్ దినేష్ సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ తప్పిపోయిన ముగ్గురు గురునానక్ కళాశాలలో చదువుకుంటూ అదే కళాశాలలోని హాస్టల్లో ఉంటున్నారు. ఈ ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సస్పెండ్ చేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

## మంత్రి పొంగులేటికి టిజిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో సస్పెండ్ చేయబడిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీఏ) అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అసోసియేషన్ నేతలు సోమవారం విజ్ఞప్తి చేశారు.

# రాచకొండ కమిషనరేట్‌లో 4 శాతం పెరిగిన నేరాలు



రాచకొండ కమిషనరేట్ వార్షిక నివేదికను విడుదల చేస్తున్న సిపి సుధీర్‌బాబు, ఇతర అధికారులు

**యేడాదిలో 33,084 ఎఫ్ఐఆర్‌లు : 160 మందికి జైలుశిక్ష**

**హైదరాబాద్ (ఉప్పల్), డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో గత యేడాది కంటే ఈ యేడాది 4 శాతం నేరాలు పెరిగినట్లు కమిషనర్ జి.సుధీర్‌బాబు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ లోని ఎస్వీఎంలో జరిగిన రాచకొండ వార్షిక నివేదికను పలువురు డిసిపిలు, ఇతర అధికారులతోకలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఈ యేడాదిలో మొత్తం 33,084 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, 25,143 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. షీడయల్ 100కు ఈ ఏడాది 2, 41.742 కాల్స్ వచ్చి నట్లు తెలిపారు. మహిళలపై నేరాలు పెరి గాయని, వివిధ కేసులలో 30 మందికి జీవితఖైదు పడేలా చేశామని తెలిపారు. మహిళలపై నేరాలు 9శాతం పెరిగినట్లు తెలిపారు.

### రూ.88.25 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

రాచకొండ పరిధిలో ఈ ఏడాదిలో రూ.88.25 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశామని కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. ఏడాదిలో మొత్తం 521 డ్రగ్ నేరస్థులను అరెస్ట్ చేశామని, తెలంగాణలో 319 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన 202 డ్రగ్ నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ నిందితులపై హిస్టరీ సీట్స్ ఒపెన్ చేశామని, 11440 ఎఫ్ఎఆర్ కేసులు, 70,791 పిట్టి కేసులును లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో రూ.16 కోట్ల నగదు, మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు.

### 42.05 శాతం పెరిగిన సైబర్ నేరాలు

రాచకొండ కమిషనరేట్ పరిధిలో గత ఏడాది 2562 కేసులు నమోదు కాగా, 2024లో 4,458 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ కేసులు కంట్రోల్ చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సైబర్ క్రైమ్ కేసులలో రూ.23.12 కోట్ల డబ్బును బ్యాంక్ ఖాతాలలో ఫ్రీజ్ చేశామని, రూ.21.94 కోట్లు సైబర్ క్రైమ్ బాధితులకు అందజేశామని తెలిపారు. సైబర్ నేరాలలో 53 మంది విదేశీయులను అరెస్ట్ చేశామని, పార్ట్ టైమ్, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు పెరిగినట్లు సిపి తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మొత్తం 15692 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా 102 మందికి జైలు శిక్ష విధించారని, రూ.3 కోట్ల 42లక్షల జరిమానా విధించినట్లు సిపి సుధీర్‌బాబు తెలిపారు.

**శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం**
**కాల్వ ఒడ్డు, ఖమ్మం పట్టణం మరియు జిల్లా**

ఆర్.సి.నెం.SSVSD/15/2024 — **టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన** — తేది: 17.12.2024

శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం, ఖమ్మం జిల్లా, ఖమ్మం పట్టణం, కాల్వ ఒడ్డు నందు దేవాలయమునకు చెందిన ఈ క్రింద తెలిపిన షాపులను కిరాయికి ఇచ్చుట కొరకు తేది: 27.12.2024 శుక్రవారం నాడు ఉదయం 11.00 గం.లకు దేవాలయ ఆవరణలో టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించబడును. క్రమ సంఖ్య: 01, వివరములు: 'బి' బ్లాక్ నందు షాప్ నెం.27, డిపాజిట్ రూ.1,05,000/-, కాలపరిమితి: 01.01.2025 నుండి 31.12.2027 వరకు (మూడు సంవత్సరములు). 02) 'బి' బ్లాక్ నందు షాప్ నెం.28, డిపాజిట్ రూ.1,05,000/-, కాలపరిమితి: 01.02.2025 నుండి 31.01.2028 వరకు (మూడు సంవత్సరములు). **టెండరు కం-బహిరంగ వేలం షరతులు: 1)** ఇట్టి టెండరులో పాల్గొను వారు పైన తెలిపిన డిపాజిట్ డి.డి. ద్వారా/నగదు రూపేణా కార్యనిర్వహణాధికారి, శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం, కాల్వ ఒడ్డు, ఖమ్మం పేరున చెల్లించి పాటలో పాల్గొనవలెను. **2)** బకాయిదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులు. **3)** పాట నిలిపివేయుటకు, రద్దు చేయుటకు దేవస్థానము నిర్వహణాధికారికి పూర్తి అధికారము కలదు. మిగతా షరతులు పాట ముందు ప్రకటించబడును. వివరములకు 8374998709 ద్వారా గాని, కార్యాలయములో గాని సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి, శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం, కాల్వ ఒడ్డు ఖమ్మం పట్టణం మరియు జిల్లా, మొబైల్: 8374998709

DIPR.No.8252-PP/CL/Advt/1/2024-25, తేది: 23.12.2024

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

NIWAS HOUSING FINANCE

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్స్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన**

NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. అందువలన NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు amp తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతేNHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/ రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
| --- | --- | --- | --- | --- | --- |
| 3. | భువనగిరి LNBHG0HL-03220023338 | నర్సింహ అవనగంటి (ఋణగ్రహీత) చామంతి అవనగంటి (సహ-ఋణగ్రహీత) | 13-డిసెంబర్-2024 | రూ.954862/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల అరవై రెండు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం మరియు మునిసిపాలిటీ, రాయగిరి గ్రామం వద్ద వున్న 300 చ.అ' ఏరియా RCC పై కప్పుతో, 116.66 చ.గజాల ఏరియా మొత్తం కొలతతో ఓపెన్ యార్డ్ మరియు ఒక వంటగది, రెండు గదులు కలిగివున్న నం.4-30/1, కలిగిన ఆస్తి మొత్తం అదంతా. సరిహద్దులు క్రింది విధంగా వున్నవి : ఉత్తరం : శెట్టి మల్లేష్ యొక్క ప్లాట్. దక్షిణం : 15' వెడల్పు రోడ్, తూర్పు : అవనగంటి రాములు యొక్క ప్లాట్. పడమర : 15' అ.వెడల్పు రోడ్. |

ప్రదేశం : భువనగిరి, తెలంగాణ
తేదీ : 24.12.2024

సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

# పాలమూరు, రంగారెడ్డి కొత్త డిపిఆర్ కోరిన సిడబ్ల్యుసి

### ఆరు నెలల్లో బ్రిజేష్ తీర్పు వెలువడుతుందనే ఆశలో ప్రభుత్వం

**హైదరబాద్,డిసెంబరు 23,ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సమగ్ర ప్రణాళిక నివేదిక(డిపిఆర్) కొత్తది కావాలంటూ సిడబ్ల్యుసి తెలంగాణ నీటిపారుదలశాఖను కోరింది. కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ -2 తీర్పు వెలువడే వరకు పోలవరం నుంచి కృష్ణా డెల్టాకు తరలిస్తున్న నీటికి గాను మిగిలిన 45 టిఎంసిల నీటిని తెలంగాణకు కేటాయించకూడదనే కారణంగా పాలమూరు రంగారెడ్డి డిపిఆర్‌ను సిడబ్ల్యుసి వెనక్కి పంపినట్లు తెలిసింది. పాలమూరు రంగారెడ్డి నీటి కేటాయింపులపై ఇప్పటికే పలుసార్లు ఎపి తన అభ్యంతరాలు తెలపడంతో సిడబ్ల్యుసి డిపిఆర్‌ను వెనక్కి తిప్పిపంపింది. శ్రీశైలం వెనుక జలాల నుంచి 90 టిఎంసిల నీటిని ఎత్తిపోసి 12.30లక్షల ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరం దించడంకోసం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం రూపకల్పన చేసింది. తాగునీటికి రూ.7.15టిఎంసిలు కేటాయింపు చేశారు. 2015లో జూన్‌లో రూ.35200 కోట్ల అంచనా వ్యయంతో పిఆర్ఎల్ఐఎస్ నిర్మాణంకు పరిపాలన అనుమతులు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చింది. 18 ప్యాకెజిలకు టెండర్ ప్రకటన వేసి కాంట్రాక్టు పనులు కూడా అప్పగించారు. ప్రాజెక్టు నిర్మాణంకు 27047 ఎకరాల భూమి సేకరణ చేయాల్సి ఉండటంతో ఆ బాలారిష్టాలు కూడా మెల్లగా కొలిక్కివచ్చాయి. ఇంకా 175 ఎకరాల భూమిని సేకరణ చేయాల్సి ఉంది. 1287 కుటుంబాలకు పునరవాసం కల్పించారు. మరో 2824 కుటంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉంది. ఇప్పటి వరకు దాదాపు 32వేల కోట్ల రూపాయలు వెచ్చించారు. నిర్మాణంలో జాప్యం జరగడంతో ప్రాజెక్టు వ్యయం 58086కోట్లకు చేరింది. ఇంకో 26వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తేనే పనులు పూర్తవుతాయి. 2024-25 బడ్జెట్‌లో పాలమూరు రంగారెడ్డి నిర్మాణం కోసం 1285కోట్ల నిధులు కేటాయించారు. నీటి కేటాయింపుల విషయంలో వివాదం నెలకొనడంతో బ్రిజేష్ ట్రిబ్యునల్ కృషాజలాల వాటాను తేల్చేదాకా ఏలాంటి నీటికేటాయింపులు తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న మిగులు నీటి లెక్కలను ప్రామాణికంగా తీసుకొని ఇవ్వలేమని వెనక్కి పంపారు. మైనర్ ఇరిగేషన్ కారణంగా ఆదా చేసిన45.66 టిఎంసిలు, పోలవరం నుంచి కృష్ణాడెల్టాకు ఆంధ్రప్రదేశ్ మళ్ళించిన నీటి కారణంగా వాటి తాలుకు 45 టిఎంసిలు మొత్తం 90.66 టిఎంసిలు పాలమూరు రంగారెడ్డి నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ నల్లగొండలకు నీటిని అందించాలని భావించారు. 90టీఎంసీల సామర్థంతో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు 2022 సెప్టెంబరు 3న సీడబ్ల్యూసీకి డీపీఆర్‌ను సమర్పించగా, అందులోని ఏ డైరెక్టరేట్ కూడా దీన్ని పరిశీలించలేదు. ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీల నీటి కేటాయింపులపైనే ప్రధానంగా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కృష్ణా డెల్టాకు తరలించే 80 టీఎంసీల్లో ఉమ్మడి ఏపీకి దక్కిన 45 టీఎంసీలను ఈ ప్రాజెక్టుకు వినియోగించుకుంటామని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించింది. సిడబ్ల్యుసి కొత్త డిపిఆర్ కోరడంతో గోదావరి వాటాను ఇవ్వకపోతే పాలమూరు రంగారెడ్డి ఆయకట్టు పై ప్రభావంచూపే అవకాశం ఉంటుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..పోలవరం వాటా కింద దక్కిన నీటిపై తెలంగాణకు పూర్తి అధికారం లేదని, తెలుగు రాష్ట్రాల మధ్య సామరస్య ఒప్పందం జరగడంతోనైనా, ట్రిబ్యునల్ తీర్పు తర్వాతే ఆ నీటిపై అధికారం ఉంటుందని ఏడాదిన్నర కిందటే సీడబ్ల్యూసీ డైరెక్టరేట్ తెలంగాణకు లేఖ రాసింది. చిన్ననీటిపారుదల రంగానికి ఉన్న కేటాయింపులను పొదుపు చేస్తున్నారనడానికి ప్రాతిపదిక ఏంటని ప్రశ్నిస్తూ, నిర్దేశిత ప్రొఫార్మాలో వివరాలు అందించాలని కోరింది. అయితే, నీటి పొదుపుపై తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇవ్వకపోవడంతోపాటు జస్టిస్ బ్రిజేషకుమార్ కృష్ణా ట్రిబ్యునల్-2 కృష్ణా జాలాల వాటాను తేల్చేదాకా పోలవరం వాటాలో దక్కిన 45 టీఎంసీలపై ఎవరికీ హక్కు లేదని పేర్కొంటూ సదరు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీ వెనక్కి పంపింది.



## ఎన్‌హెచ్‌ఆర్సీ ఛైర్మన్‌గా జస్టిస్ రామసుబ్రహ్మణియన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఛైర్మన్‌గా సుప్రీంకోర్టుమాజీ న్యాయమూరినత జస్టిస్ వి.రామసుబ్రహ్మణియన్‌ను నియమించారు. తమిళనాడుకు చెందిన రామసుబ్రహ్మణియన్ 1958 జూన్ 30వ తేదీ జన్మించారు. అనేక కీలకమైన తీర్పులు వెలువరించిన రామసుబ్రహ్మణియన్ చెన్నైలోని వివేకానంద కళాశాలనుంచి బ్యాచ్‌లర్ డిగ్రీని అందుకున్నారు. మద్రాసు లా కళాశాలనుంచి న్యాయవిద్యలో పట్టాపొంది 1983 ఫిబ్రవరి 16వ తేదీనుంచి బార్‌లో ఎన్‌రోల్ అయ్యారు. 23 ఏళ్ల ప్రాక్టీసు తర్వాత హైకోర్టు ఇతర ఉన్నత న్యాయసంస్థల్లో న్యాయమూర్తిగా కొనసాగారు. 2019 జూన్‌లో హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టుకు చీఫ్‌జస్టిస్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాత అదే ఏడాది సెప్టెంబరులో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఛైర్మన్ నియామకంకోసం ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్న హైపవర్ కమిటీ ఈనెల 18వ తేదీ సమావేశం అయి రామసుబ్రహ్మణియన్‌ను ఎంపికచేసింది. ఈసమావేశంలో విపక్ష రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్‌నారాయణ్,నాయకులు మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీలు కూడా హాజరయ్యారు. అరుణ్‌కుమార్‌మిశ్రా పదవీకాలం పూర్తికావడంతో జూన్ ఒకటవ తేదీ పదవీ విరమణ చేసారు. ఎనహెచ్‌ఆర్‌సి సభ్యురాలు విజయభారతి సాయాని తాత్కాలిక ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. అప్పటినుంచి ఈ పోస్టు ఆమె నేతృత్వంలోనే కొనసాగుతున్నది. ఇపుడు పూర్తికాలపు ఛైర్‌పర్సన్‌ను నియమించారు.

# బహుజనుల గుండెను గాయపరిచిన అమిత్‌షా

### ఎఐసిసి ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ

### రాహుల్‌గాంధీపై హత్యాయత్నం కేసుపెట్టడం ఆయన వ్యక్తిత్వ హననం చేయడమే : మహేష్‌కుమార్‌గౌడ్

### నేడు హైదరాబాద్ ట్యాంక్ బండ్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి బీజేపీ నాయకుడు అమిత్ షా వ్యాఖ్యలతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల గుండెల్లో గాయమైంది అని ఎఐసిసి ఇన్‌చార్జీ దీపాదాస్‌మున్షీ అన్నారు.గాంధీభవన్‌లో మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ ఇది కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ల విషయం కాదు మొత్తం భారత సమాజానిదని ఆమె అన్నారు. అణగారినవర్గాలు అంబేద్కర్‌ను దేవుడిగా భావిస్తున్నారని ఆమె అన్నారు. తక్షణం అమిత్ షా రాజీనామా చేసి ప్రజలను క్షమాపణ కోరాలి అని అన్నారు.అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ సమ్మాన్ సప్తాహను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో,మంగళవారం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి, అమిత్ షా ని బర్తరఫ్ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్లను కలుస్తాం అని ఆమె వివరించారు. రాహుల్ గాంధీ చేపుతున్నట్లుగానే అమిత్ షా వాఖ్యలతో బీజేపీ రాజ్యాంగాన్ని తొలగించాలి అనుకుంటుంది అనే విషయం బట్ట బయలు అయ్యింది అని ఆమె తెలిపారు.బిజెపి సర్కార్ అవినీతి మీద ప్రశ్నిస్తే లేదా చర్చ చేయమని కోరితే, ఆ ఇష్యూ డైవర్ట్ చేయడానికి ఈ లాంటి విషయాలను తీసుకు వస్తారని ఆమె ఉదహరిస్తూ అన్నారు. ప్రధాన అంశాలు డైవర్ట్ చేస్తున్నారు. దేశమంతా మాన్యువల్ స్కావెంజింగ్ ఆపేయాలి అని కోరుతుంటే, మోదీ మాత్రం తల మీద మానవ వ్యర్థాలు మోసే విధానం (మాన్యువల్ స్కావెంజింగ్) ని దేవుడి సేవగా అభివర్ణిస్తూ,నరేంద్ర మోడీ 2007 లో ఒక కర్మయోగి అనే బుక్లెట్ రాస్తూ ఆ విధానం కొనసాగాలి అని ఆ బుక్లెట్ లో రాసాడు ఆమె అన్నారు. 2010 లో సామాజిక్ సంరస్థ అనే పుస్తకం రాసాడు అందులో ఎస్సీలను మానసిక వికలాంగులుగా అభివర్ణించారు. ఇది చాలా తప్పు. అంబేద్కర్ సామాజిక సమానత కోసం అడిగితే, అంబేద్కర్ క్రాంతికిరణ్ కాదు మోడీ అందులో అన్నాడు ఆమె తెలిపారు.రోహిత్ వేముల సూసైడ్ అయినప్పుడు, ఐఐటీ లో సూసైడ్స్ అవుతున్నాయి వీటిని పొలిటిసైజ్ చేయొద్దు అన్నాడుసమాజంలో అసమానతలు ఉన్నపుడు రోహిత్ వేముల లాంటి వారు ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని. వర్ణవ్యవస్థను కొనసాగించి అణగారిన వర్గాలకు ద్వితీశ్రేణిపౌరులుగా చూడాలనేది మోదీ ఆలోచన బీజేపీ ఆర్ ఎస్ ఎస్ ఆలోచన విధానం అని ఆమె అన్నారు. రాహుల్‌గాంధీ హత్యాయత్నం కేసుపెట్టడం ఆయన వ్యక్తిత్వ హననం చేయడమే అని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి అని ఆవేదన చెందారు. అమిత్ షా వ్యాఖ్యలపై ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందిఅని ఆయన తెలిపారు. తక్షణం కేంద్ర కేబినెట్ నుంచి అమిత్ షా ను తొలగించాలిఆయన డిమాండ్ చేశారు.




## అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై ఎవరూ మాట్లాడొద్దు

### సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ నేతలకు ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** అల్లు అర్జున్ ఎపిసోడ్‌లో ఎవరూ మాట్లాడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రాత్రి మంత్రులు,ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. మీడియా సమావేశాలు, చర్చల్లో అల్లు ఎపిసోడ్‌పై మాట్లాడొద్దని పార్టీ నేతలకు రేవంత్ సూచించారని తెలుస్తోంది.పార్టీ నాయకులు కూడా మాట్లాడకుండా చూడాలని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సూచించారని సమాచారం.

### మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా

## రేవతి కుటుంబానికి రూ.50 లక్షలు ఇచ్చిన పుష్ప 2 నిర్మాతలు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** పుష్ప2 సినిమాను నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్... తొక్కిసలాటలో గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి వెళ్లిన నవీన్.. శ్రీతేజ్ కుటుంబానికి రూ.50 లక్షల చెక్కును అందించారు. శ్రీతేజకి అందిస్తున్న వైద్య సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్మాతలు నవీన్,రవిశంకర్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనపై చాలా బాధపడినట్లు తెలిపారు. రేవతి చనిపోవడం దురదృష్టకరమన్నారు. శ్రీ తేజను చూడటానికి వచ్చినట్లు తెలిపారు. అతను రికవరీ అవుతున్నాడని చెప్పారు. వారి కుటుంబానికి సహాయంగా ఉండాలని తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వెల్లడించారు.

## మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్‌రావు అరెస్టు

### ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా పోలీసుల అదుపులో

### ఇతని తలపై రూ.25 లక్షల రివార్డు

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు అగ్రనేత, దండకారణ్య సబ్ జోనల్ కమిటీ సభ్యుడు ప్రభాకర్ అలియాస్ బాలమూరి నారాయణరావును ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. కాంకేర్ జిల్లా అంతఘర్ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రభాకర్‌రావు తన అనుచరులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు డీఆర్జీ, ఎస్పీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు పథకం ప్రకారం ఆయన ఉన్న రహస్య ప్రాంతాన్ని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. ఈయన గత 40 సంవత్సరాలుగా మావోయిస్టు ఉద్యమంలో వివిధ హోదాల్లో పనిచేశాడు. ఆంధ్ర, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో ఇతనిపై పలు కేసులు ఉన్నాయి. 1984లో నక్సల్స్ ఉద్యమంలో చేరి గత 40 యేండ్లుగా చురుగ్గా పనిచేస్తున్నాడు. ఇతని స్వగ్రామం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా, బీర్పూరు గ్రామం కాగా ఈయన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు గణపతికి బంధువు. మావోయిస్టు సభ్యులు బసవరాజు, రామచంద్రారెడ్డి, దేవ్‌జీ, మల్లారెడ్డి తదితరులతో మంచి సన్నిహితం ఉంది. ఇతని భార్య మావోయిస్టు ఉద్యమంలోనే ఉండి ప్రస్తుతం డివిజన్ కమిటీ మెంబర్‌గా రావుఘడ్ ఏరియా కమిటీ ఇంచార్జ్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం మోపాస్ మొబైల్ పొలిటికల్ స్కూల్ ఇంచార్జ్‌గా ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యంలో పనిచేస్తున్నాడు. మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్‌రావు అరెస్టును బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ అరెస్టును ధృవీకరించారు.

## మోహన్‌బాబు కుటుంబంలో చల్లారని వివాదాల మంటలు

### సోదరుడు విష్ణుపై తాజాగా ఫిర్యాదు చేసిన మనోజ్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన ప్రముఖ సీనియర్ నటుడు, నిర్మాత, మాజీ రాజ్యసభ సభ్యుడు మంచు మోహన్‌బాబు కుటుంబంలో చెలరేగిన వివాదాల మంటలు ఇప్పట్లో చల్లారే సూచనలు కనిపించడం లేదు. జరిగిన గొడవలన్నీ తమ కుటుంబ అంతర్గత విషయాలనీ అవన్నీ సర్దుకుపోతాయని మోహన్‌బాబు పైకి పేర్కొన్నప్పటికీ అది కార్యరూపం దాల్చే అవకాశాలు కనిపించడం లేదనేది స్పష్టమవుతోంది. మంచు కుటుంబంలో వివాదాలను మొట్టమొదటిగా సారిగా బయటపెట్టిన మనోజ్ ఈ సారి ఏకంగా తన సోదరుడు విష్ణుతో పాటు ఆయన అనుచరులు వినయ్ మహేశ్వరి, విజయ్‌రెడ్డి, కిరణ్, రాజ్‌కొండూరు, శివ, వన్నూరు తదితరులపై ఫిర్యాదు చేశారు. వారి వల్ల తనకు, తన భార్య పిల్లలకు ప్రాణ హాని ఉందంటూ ఏడు పేజీల ఫిర్యాదును ఆయన పోలీస్టులకు పంపారు.

## ఢిల్లీలోని క్వాలిటీ రెస్టారెంట్‌లో సోనియా కుటుంబం సందడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** నిత్యం ఎన్నికల ప్రచారం.పార్టీ కార్యకలాపాలతో అత్యంత బిజీగా గడిపిన సోనియగాంధీ కుటుంబం ఆటవిడుపుగా ఢిల్లీలోని ప్రముఖ రెస్టారెంట్‌కు వచ్చింది. స్వాతంత్ర్యానికి పూర్వం ఏర్పాటు చేసిన ఢిల్లీలోని క్వాలిటీ రెస్టారెంట్‌లో అల్పాహారం సేవించే దుకు వచ్చారు. దశాబ్దాలుగా కన్నాట్‌ప్లేస్‌లో ఈ రెస్టారెంట్‌కు నాణ్యతాపరంగా ఎంతో మంచిపేరుంది. విభిన్న రకాల రుచులతో ఈ రెస్టారెంట్ అతిథులకు నోరూరించే వంటకాలు అందిస్తుంది. ఛోలేభటూరే వంటి వాటిని సోనియా కుటుంబం అల్పాహారంగా సేవించారు.

## బెనిఫిట్ షో పర్మిషన్‌పై సిఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్ల అసోసియేషన్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కొత్త సినిమాల విడుదల సందర్భంగా బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు తదితర వాటిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ స్వాగతించింది. పుష్ప2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికీ సీరియస్‌గానే వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇకపై తెలంగాణ రాష్ట్రంలో ప్రీమియర్, బెన్ ఫిట్ షోలకు పర్మిషన్ ఇవ్వబోమని సీఎం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అలాగే రాష్ట్రంలో టికెట్ల ధరల పెంపుకు కూడా అనుమతి ఇవ్వమని ప్రభుత్వ తేల్చి చెప్పింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ సభ్యులు సోమవారం హైదరాబాద్‌లో సమావేశం అయ్యారు. సీఎం తీసుకున్న నిర్ణయాలపై చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ బెనిఫిట్ షోలపై సీఎం నిర్ణయాన్ని సమర్థిస్తున్నామని సంచలన ప్రకటన చేశారు.

## అల్లు అర్జున్ మామను కలిసేందుకు ఇష్టపడని తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ

**హైదరబాద్, డిసెంబరు23,ప్రభాతవార్త:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు చెందిన సిని హిరో అల్లుఅర్జున్ మామ కాంగ్రెస్ నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం గాంధీభవన్‌కు వచ్చి తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ దీపాదాస్‌మున్షీని కలవడానికి ప్రయత్నించారు. దీపదాస్ మున్షితో భేటి అయ్యేందుకు ఆమె ఆఫీసు వరకు వెళ్ళారు. దీపాదాస్ మున్షీ ముందస్తు కార్యక్రమాల షెడ్యూల్ ఉండటంతో చంద్రశేఖర్‌కు సమయం ఇవ్వలేదని తెలిసింది. కాంగ్రెస్ పార్టీకి,చంద్రశేఖర్‌రెడ్డి అల్లుడు అల్లు అర్జున్‌కు మధ్య ఇటీవల పుష్ప-2 సినిమా తొక్కిసలాటతో ఘర్షణపూరితమైన వాతావర్ణం నెలకొంది.ప్రస్తుతం వివాదాస్పద వేడి వాతావర్ణం నెలకొన్న పరిస్థితిలో చంద్రశేఖర్‌రెడ్డిని కాంగ్రెస్ ఇంచార్జీ కలవకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా ఆసక్తికరమైన చర్చమొదలైంది. చంద్రశేఖర్‌రెడ్డికి నిజంగానే సమయంలేక అపాయింట్‌మెంట్ ఇవ్వలేదా లేక ఉద్దేశ్యపూర్వకంగానే పక్కనబెట్టారా అని చర్చించుకొంటున్నారు. అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి గాంధీభవన్‌కు వచ్చిన సంగతి తనకు తెలియదని టిపిసిసి చీఫ్ ఆశ్చర్యం ప్రకటించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### మలేసియా సంస్థలను ఆహ్వానం.. ప్రోత్సాహం అందిస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు

### మలేసియా బృందంతో మంత్రులు తుమ్మల, జూపల్లి, పిసిసి చీఫ్ మహేష్ సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణాలో అత్యంత అనుకూలమైన వాతావరణం నెలకొల్పామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సోమవారం సచివాలయంలో మలేషియా వాణిజ్య ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించారు. గత నెలలో మలేషియా తెలుగు మహాసభలకు హాజరైన సందర్భంగా తనను కలిసిన అక్కడి పారిశ్రామిక వేత్తలు, మంత్రి పిలుపు మేరకు రాష్ట్ర పర్యటనకు వచ్చారు. మలేషియా తెలంగాణా అసోసియేషన్ (మైటా) చొరవతో ఈ సమావేశం ఏర్పాటయింది. వ్యవసాయ, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పిసిసి అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో కలిసి మలేషియా ప్రతినిధి బృందంతో భేటీలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్తు రంగం, డ్రైపోర్టుల నిర్మాణం, మురుగు నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు, మహిళా పారిశ్రామికవేత్తలు, అంకుర సంస్థలకు విదేశాల్లో మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విషయాలను మంత్రి వారితో చర్చించారు. తెలంగాణ మలేషియా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మెరుగు పర్చడం, పామాయిల్ సేద్యంలో సహకరించడం, పర్యాటక రంగంలో పెట్టుబడులు, సహకారం లాంటి అంశాలను మంత్రులు ప్రతినిధి బృందానికి వివరించారు.

వివిధ రంగాలకు చెందిన దాదాపు 20 మంది మలేషియా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కూడా ఇక్కడ అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. హుస్సేన్‌సాగర్ జలాశయంలో పూడికతీత, అందులోకి చేరుతున్న మురుగు నీటిని శుద్ధి చేయడంలో అత్యాధునిక సివరేజ్ ప్లాంట్ల ఏర్పాటులో ప్రతినిధులు పాలు పంచుకోవాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఒక డ్రై పోర్టు పనులు జరుగుతుండగా మరో రెండు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందని వెల్లడించారు. వాటి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. కిన్నెరసాని, శ్రీశైలం బ్యాక్ వాటర్స్‌ను పర్యాటక ఆకర్షణీయ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు రిసార్టులు నిర్మించాలని శ్రీధర్ బాబు సూచించారు. రాష్ట్రంలో 64 లక్షల మంది మహిళలు స్వయం సహాయక బృందాల సభ్యులుగా ఉన్నారని వారు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. మలేషియాలో తెలంగాణా ఉత్పత్తులను పరిచయం చేసేందుకు ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్న శ్రీధర్‌బాబు ప్రతిపాదనకు ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.

# ఆరుగురు ద.మ.రైల్వే అధికారులకు అతివిశిష్ట రైలుసేవా పురస్కారాలు

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 23, ప్రభాతవార్త:** 69 వ రైల్వే వారోత్సవాల్లో భాగంగా రెండు ఆల్ ఇండియా పెర్ఫార్మెన్స్ ఎఫిషియెన్సీ షీల్డ్‌లను దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఆరుగురు అధికారులు, సిబ్బందికి అతి విశిష్ట రైల్ సేవా పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో జరిగిన రైల్వే వీక్ అవార్డ్స్ అతి విశిష్ట రైలు సేవా పురస్కార కార్యక్రమంలో భారతీయ రైల్వేలోని అన్ని జోన్‌లలో రెండు ఆల్ ఇండియా పెర్ఫార్మెన్స్ ఎఫిషియెన్సీ షీల్డ్స్" సాధించడం ద్వారా జాతీయ స్థాయిలో అత్యున్నత గుర్తింపును సాధించింది.జోన్ గడచిన సంవత్సరంలో ప్రదర్శించిన అత్యుత్తమ పనితీరుకు గుర్తింపుగా, సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి దక్షిణ మధ్య రైల్వే సివిల్ ఇంజినీరింగ్ (పశ్చిమ రైల్వే మరియు దక్షిణ మధ్య రైల్వేతో సంయుక్తంగా) దక్షిణ మధ్య రైల్వే సివిల్ ఇంజినీరింగ్ నిర్మాణం విభాగానికి (మధ్య రైల్వే మరియు తూర్పు మధ్య రైల్వేతో సంయుక్తంగా) ఆల్ ఇండియా పెర్ఫార్మెన్స్ ఎఫిషియెన్సీ షీల్డ్‌లను అందుకుంది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ఈ షీల్డ్‌లు అందజేశారు. దేశవ్యాప్తంగా వివిధ జోనల్ రైల్వేలకు చెందిన 101 మంది రైల్వే ఉద్యోగులు రైల్వే మంత్రి నుండి అత్యుత్తమ సర్టిఫికెట్లు మరియు అవా ర్డులను అందుకున్నారు. ఇది కాకుండా, వివిధ రైల్వేలు, ఉత్పత్తి యూ నిట్లు రైల్వే పి. ఎస్. యూల అత్యుత్తమ పనితీరు మరియు సామ ర్థ్యాలకుగాను 22 షీల్డ్‌లను ఇవ్వబడ్డాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో పాటు సంబంధిత శాఖల ముఖ్య అధిపతులైన దక్షిణ మధ్య రైల్వే, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,కన్‌స్ట్రక్షన్, సత్య ప్రకాష్ దక్షిణ మధ్య రైల్వే (సివిల్ ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ షీల్డ్)ను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ పిఎస్ బ్రహ్మానందం దక్షిణ మధ్య రైల్వే (సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్)ను రైల్వే మంత్రి చేతుల మీదుగా షీల్డ్‌లను అందుకున్నారు.దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ముగ్గురు అధికారులు, ముగ్గురు సిబ్బంది అతి విశిష్ట రైలు సేవా పురస్కార్ వ్యక్తిగత అవార్డును అందుకున్నారు. వీరిలో గుంటూరు డివిజన్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కోఆర్డినేషన్ జవ్వాది వెంకట అనూష, విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్, మేనేజర్ వావిలపల్లి రాంబాబు, మౌలాలీలోని జోనల్ రైల్వే ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ సుమిత్ శర్మ, ప్రధాన కార్యాలయంలోని చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్,చీఫ్ కమర్షియల్ సూపర్‌వైజర్ ఆంథోనీ దొరై రాజ్, గుంటూరు డివిజన్ లోని నిర్మాణ విభాగంలోని సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (పి.వే), పి. ఆదినారాయణ,సికింద్రాబాద్ డివిజన్ లోని కాజీపేట ఓ. ఎచ్.ఈ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కామారపు వినోద్ తధితరులు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా అతి విశిష్ట రైలు సేవా పురస్కార్ వ్యక్తిగత అవార్డులను అందుకున్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, జాతీయ స్థాయిలో ఉత్తమ పనితీరు సామర్థం షీల్డ్‌లను సాధించడానికి దారితీసిన దక్షిణ మధ్య రైల్వే అధికారులు మరియు సిబ్బంది బృందాన్ని వారి కృషి, అంకితభావానికి అభినందించారు. వ్యక్తిగత అవార్డులు అందుకున్న సిబ్బంది మరియు అధికారులను అభినందించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ పనితీరును ప్రదర్శిస్తుందని ఆయన పేర్కొన్నారు.



షీల్డ్‌ను అందుకుంటున్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు

## ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 23:** సినీనటుడు అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం తన ఎక్స్ ఖాతాలో కోమటిరెడ్డి ట్విట్ చేశారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదని హెచ్చరించారు. సంధ్య థియేటర్ లో తొక్కిసలాటకు సంబంధించిన అంశం కోర్టు పరిధిలో ఉందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని వెంకట్ రెడ్డి వివరించారు. సంధ్య థియేటర్ లో తొక్కిసలాటలో మృతి చెందిన రేవత్ కుటుంబానికి రూ.25 కోట్ల ఇవ్వాలని ఒయు జెఎసి నేతలు నటుడు అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన విషయం తెలిసిందే.

## పివి నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణం: మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 23:** ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు వర్ధంతి సందర్భంగా సోమవారం కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ ని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడించారు.

## భూపాలపల్లి జిల్లాలో భారీగా 160 కేజీల గంజాయి పట్టివేత

### అక్రమ రవాణా చేస్తున్న నలుగురు అంతర్ రాష్ట్ర సభ్యుల ముఠా అరెస్ట్

**భూపాలపల్లి క్రైమ్/గణపురం డిసెంబరు 23, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలో పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురు అంతర్ రాష్ట్ర సభ్యుల ముఠా అరెస్ట్ చేసి రూ.40 లక్షల విలువచేసే 160 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి తరలిస్తున్న షిఫ్ట్ కార్ సీజ్ చేసినట్లు జిల్లా కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరె వివరాలు వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వివరాలు తెలుపుతూ.. గంజాయి రవాణా చేస్తున్న వారిలో మొదటి నిందితుడిగా ఈస్ట్ గోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడి గ్రామానికి చెందిన తోట మాధవరావు, రెండవ నిందితునిగా ఒరిస్సా చిత్రకొండ గ్రామానికి చెందిన భీమ్ ప్రసాద్ ,మూడవ నిందితునిగా ఒరిస్సా చిత్రకొండకు చెందిన సోమరు టాక్రి , విశాఖపట్నం ద్వారకా నగర్ గ్రామానికి చెందిన మక్కువ మోసిన్ గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు పక్కా సమాచారంతో గణపురం ఎస్సై అశోక్ తన సిబ్బందితో కలిసి గణపురం మండలం రవి నగర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ములుగు వైపు నుంచి భూపాలపల్లి వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు నెంబరు ఏపీ 29 ఎసి 6115 నుఅపి వాహనాన్ని తనిఖీ చేయగా 75 ప్యాకెట్లలో సుమారు 160 కిలోల గంజాయి కనిపించగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించారని ఎస్పీ తెలిపారు. నలుగురు కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం మండలం దారకొండ గ్రామానికి చెందిన బాబురావు వద్ద 160 కిలోల గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి భూపాలపల్లి పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు కారులో తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుహాజరు పరిచినట్లు ఎస్పీ వివరించారు.

